# నవభూమి

## జిల్లా అనుబంధం

29 జూన్,2025 ఆదివారం పేజీలు:9

www.epaper.navabhoomi.in






## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు

# విశ్వాసం కల్పించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి
- నూతన ప్రాంతీయ ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు
- సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమిబ్యూరో, జూన్ 28:** ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రి అంతా కలియతిరిగి, స్కానింగ్ గది, జనరల్ ఓపి, డ్రెస్సింగ్ రూం, ఇంజక్షన్ రూం, ఎక్స్ రే రూం, డెంటల్ విభాగం, ఫార్మసీ, డయాలసిస్ వార్డులను లను పరిశీలించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్, ఎన్సిడి సర్వే గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి అడిగి, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల వైద్యులు ఉన్నారా, ఏ ఏ విభాగాల వైద్యుల అవసరం ఉన్నది అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్, ఎక్స్ రే విభాగంలో టెక్నీషియన్ లు ఉన్నది, ఇంకా ఏమేం అవసరాలు ఉన్నది



ఆడిగారు. నాల్గవ తరగతి సిబ్బంది సరిపోను ఉన్నట్లు, క్రొత్త భవనానికి తగ్గట్లు పారిశుద్యానికి మరింత సిబ్బంది నియమించుకోవచ్చన్నారు. పారా మెడికల్ సిబ్బంది వివరాలు అడిగారు. అందుబాటులో ఉన్న మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జనరల్ ఓపి ఆన్ లైన్ లో జరుగుతుందా, మాన్యువల్ గా జరుగుతుందా అని అడిగగా, రెండు విధాలుగా జరుగుతున్నట్లు వైద్యాధికారులు సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ ఓపి నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డయాలసిస్ విభాగం ద్వారా ప్రతి రోజు 20 మందికి డయాలసిస్ చేపడుతున్నట్లు, ఏరియా ఆసుపత్రి పరిధిలో 41 మంది రోగులు డయాలసిస్ కొరకు నమోదైనట్లు, వీరే రిపీటెడ్



గా వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి వచ్చాక కాక, రాకుండా నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆహారం, జీవన శైలి పై చైతన్యం తేవాలని కలెక్టర్ అన్నారు. పెయిన్ కిల్లర్ల వాడకం తగ్గించాలని, మెడికల్ షాపులు పెయిన్ కిల్లర్ల అమ్మకంపై నియంత్రణ చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రికి కావాల్సిన పరికరాలు అందజేస్తామని, కాంట్రాక్టు రెన్యూవల్ కు చర్యలు చేపడతామని, ఆసుపత్రిలో జనరల్ సర్జన్ నియామకానికి, అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై చైతన్యం కలిగించాలని కలెక్టర్ అన్నారు. మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యాధికారులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు.

అంతకుముందు కలెక్టర్, రూ. 34 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి నూతన భవనాన్ని క్షుణంగా పరిశీలించారు. కొత్త భవనంతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. రూ. 25 కోట్లతో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల నూతన భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిసిహెచ్ఓ డా. రాజశేఖర్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు ఉన్నారు.





## సింగరేణి ప్రమాద బీమా పథకం

# దేశానికి ఆదర్శం



- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కు అందజేత

**కొత్తగూడెం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు జరుపుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ. 1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును రామగుండం- 1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ మృతుడు పెంద్రి రంజిత్ కుమార్ సతీమణి లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమార్కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య లతకు రూ. 1.2 కోట్ల ప్రమాద బీమా కింద చెల్లించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అమలు జరుపుతున్న రూ. 1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయ మైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ వినీలా, ఎస్ బీ ఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

- 100 డయల్‌కు తక్షణ స్పందన - బాధితులకు అండ అవసరం
- అశ్వాపురం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం / అశ్వాపురం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.

మిగతా ... 2

# పాలేరు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 29-** పాలేరు నియోజక వర్గం లోని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ఏటిసి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిపాలన అనుమతి లభించింది.దానికి సంబంధించిన జీవో నెంబర్ 8 ని విడుదల చేసింది. కథ ఎన్నికల్లో పాలేరు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మంత్రి పొంగలిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి పాలు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఏటిసి సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 45 కోట్ల రూపాయలు కేటాయించింది. ఏటీసీ సెంటర్ మంజూరు కావడం పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ఉన్నం రాజశేఖర్ శ్యాంసుందర్ రెడ్డి మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగి లాల్ పోట్ల కిరణ్ మాజీ ఎంపీటీసీ జి లింగయ్య చామకూరి శ్రీనివాస్ ఆత్మా డైరెక్టర్ ఓరా వెంకటేశ్వర్లు యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు

# పాల్వంచ త్రివేణి పాఠశాలలో మై ఫేవరెట్ డాల్ కార్యక్రమం



**పాల్వంచ జూన్ 28 నవభూమి ప్రతినిది:** పాల్వంచ పట్టణ పరిధి లోగల దమ్మపేట సెంటర్లో ఉన్న త్రివేణి కిడ్స్ పాఠశాలలో కిండర్ గార్డెన్ విద్యార్థులకు మై ఫేవరెట్ డాల్ కార్యక్రమం శనివారం పాఠశాల ఆవరణలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ, కిడ్స్ ఇంచార్జ్ జి కవిత అధ్యక్షత వహించగా కిండర్ గార్డెన్ తరగతులను బోధించే ఉపాధ్యాయునులు వారి, వారి తరగతుల విద్యార్థులు తీసుకు వచ్చిన బొమ్మలతో వారిని డాన్స్ చేయిస్తూ, అభినయింప చేశారు. దీనితో విద్యార్థులలో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, పిల్లల వ్యక్తిత్వ విశ్వాసానికి అవసరమయ్యే ఇటువంటి కార్యక్రమాలు పనికి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్యాంపస్ ఇంచార్జ్, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

**గార్ల, నవభూమి, జూన్ 28:** మద్యానికి బానిసై కుటుంబ పోషణ విస్మరించడంతో కుటుంబ సభ్యులు మందలించారనే మనస్థాపనతో గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గార్ల మండలం సిరిపురం శివారు దుబ్బ తండలో శనివారం జరిగింది. గార్ల పోలీసుల కథనం ప్రకారం దుబ్బ తండా కు చెందిన భూక్యా పూల్ సింగ్ (45) మద్యం సేవిస్తూ కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో వారు తీవ్రస్థాయిలో మందలించారు. దీంతో మద్యం మత్తులో గడ్డి మందును సేవించి నురగలు కక్కుతూ గృహ కోల్పోవడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఫుల్ సింగ్ మృతి చెందాలని మృతుడి కొడుకు గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార్ల ఎస్సై రియాజ్ పాష తెలిపారు

## పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి





**(1 వ పేజీ తరువాయి)** అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారుల, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ అశోక్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# 30న కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్మ్రకమం

■ మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి



**పాల్వంచ జూన్ 28 నవభూమి ప్రతినిది:** ఈ నెల 30న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావుల పిలుపు మేరకు ఈ నెల 30వ తేది సోమవారం ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామం దగ్గర గల సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ 2 వద్ద నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమంలో పాల్వంచ పట్టణ, మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సస్యశ్యామలం చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అమ్మగారి పల్లి వద్ద సీతారామ ప్రాజెక్టును మొదలుపెట్టి 18 వేల కోట్ల రూపాయలతో సుమారు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని, 10 శాతం పనులు మిగిలి ఉండగా 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గత 18 నెలలుగా ఈ ప్రాజెక్టు పనులను పట్టించుకోవడం మానేసిందన్నారు. గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ములకలపల్లి మండలంలోని పూసుగూడెం వద్ద నిర్మించిన పంప్ హౌస్ 2 వద్దకు వచ్చి హంగు, ఆర్భాటాలతో సీతారామ ప్రాజెక్టును ప్రారంభించడం, ఆ తర్వాత మిగిలిన 10 శాతం పనులను చేయించకపోవడం ఈ ప్రాంత రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందన్నారు. అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు సాగునీటిని ఈ జిల్లా రైతులకు ఇవ్వకుండా, ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు, వారి జిల్లాకు నల్గొండ జిల్లాకు తరలించకపోవడం బాధాకరమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎటువంటి సాగునీరు అందుబాటులో లేదని సీతారామ ప్రాజెక్టు నీరు వస్తేనే ఇక్కడి రైతులకు సాగునీరు అందుతుందని ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సాగర్ జలాలు అందుబాటులో ఉన్నా గాని భద్రాద్రి జిల్లా నుండి సాగునీరు ఇక్కడ రైతులకు ఇవ్వకుండా తరలించుకుపోవడం బాధాకరమని తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని, ఆతరువాతే ఖమ్మం, నల్గొండ జిల్లాలకు తీసుకువెళ్లాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 30వ తేదీన కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమం అనంతరం జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు ప్రతిరోజు తీవ్ర ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, కొట్టే రాఘవేంద్ర (రవి), ఆలకుంట శోభన్, గంగాధరి పుల్లయ్య, తోట లోహిత్ సాయి, దరిమెళ్ళ మురళీకృష్ణ, గిద్దలూరి శివ సాయి, కూరెల్లి మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు

# కోయగూడెం ఓసిలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్

**టేకులపల్లి జూన్ 28 నవభూమి ప్రతినిధి:** కోయగూడెం ఓసినీ సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రు శనివారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి అక్కడ జరుగుతున్న రోజువారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం శ్రీ. వి.కృష్ణయ్యని అడిగి తెలుసుకున్నారు. సర్ఫేస్ మైనర్ భారీ యంత్రం ద్వారా ఉత్పత్తి ప్రక్రియను, బొగ్గు నాణ్యతను పరిశీలించి, వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి, రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా, ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి జరిగే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు. అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా జియం వీ కృష్ణయ్య, యస్వోటు జియం జాకీర్ హుస్సన్, కోయగూడెం పి.ఓ గోవింద



రావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారం, ఇతర అధికారులు పాల్గొన్నారు

## సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 28:** జమలా పురంగ్రామంలోని శ్రీవెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వ హిస్తున్నట్లు సేవాసమితి కార్యదర్శి ఎల్.వి నారాయణరెడ్డి తెలిపారు.అన్నదానం చేయదలచిన భక్తులు సేవాసమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థలదాత,గౌరవ అధ్యక్షు రాలు కొడాలి విజయలక్ష్మి దేవి,సేవా సమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యాసాగర్, ఉపాధ్యక్షురాలు గిరిజలక్ష్మి, సహాయ కార్య దర్శి చింతకిషోర్,కోశాధికారివీరమాచినేని వెంకటకృష్ణ,మాజీ ఈవో అల్లూరి విష్ణు మూర్తి,కాకుమాను లీలాకృష్ణ,చొప్పవరపు శ్రీనివాసరావు,సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## మామునూరు సెక్షన్ పరిధిలో పొలం బాట



**ఎర్రుపాలెం, నవభూమి, జూన్ 28:** మండల పరిధిలో నిమామునూరు సబ్ స్టేషన్ పరిధిలో పలుగ్రామాలలో విద్యుత్ శాఖ అధికారులు శనివారం పొలంబాట కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మామునూరు సబ్ స్టేషన్ ఏఈ వి గణేష్ రైతులకు విద్యుత్ ప్రమాదాలు జరగ కుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,కెపాసి టర్ ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలు వివరించారు.రైతులు వర్షాకాలంలో మోటార్ల వద్ద పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యుత్ సరఫరాలో ఎటువంటి సమస్యలు ఏర్పడిన తమకు తెలియ జేయాలన్నారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ జార్జ్,లైన్ మెన్ వెంకట రమణ,రైతులు లక్కిరెడ్డి విశ్వనాథరెడ్డి, రామిరెడ్డి,వెన్నపూస వెంకట నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరితనం భరించలేక యువకుడు ఆత్మహత్య



**గార్ల, నవభూమి, జూన్ 28:** చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో ఒంటరిగా జీవిస్తూ ఒంటరి తనం భరించలేక యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం గార్ల లో జరిగింది. గార్ల పోలీసుల కథనం ప్రకారం గార్ల కొలిమి కొట్టం బజారుకు చెందిన రుద్ర ప్రశాంత్ (22) గత కొన్నేళ్లుగా తన అమ్మమ్మ కోట ఉపేంద్ర వద్ద ఉంటున్నాడు. కుటుంబ సభ్యులు ఎవరు రాకపోకలు లేకపోవడంతో మనస్తాపం చెంది ఈ నెల 15వ తేదీన గడ్డి మందును సేవించి గృహ కోల్పోయాడు. విషయం తెలుసుకున్న ఇరుగుపొరుగువారు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని, మృతుడి అన్న రుద్ర జస్వంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రియాజ్ పాష తెలిపారు

### ఓపెన్ స్కూల్ పది, ఇంటర్మీడియట్ కేంద్రంగా

## మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

**అశ్వాపురం జూన్ 28 నవభూమి:** అశ్వాపురం మండలం తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ ఇంటర్మీడియట్ కేంద్రంగా మిట్టగూడెం జిల్లా పరిషత్ పాఠశాలను ఎంపిక చేశారని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ వీరస్వామి పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామ పంచాయతీల లలో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకించి విద్యను మధ్యలో నిలుపుదల చేసిన వారు, చదువు మీద ఆసక్తి ఉన్నా పాఠశాలకు వెళ్లలేని వారు, ప్రమోషన్ల కోసం వేచి చూసే ఉద్యోగులు ఎవరైనా దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పదవతరగతి, ఇంటర్మీడియట్ కి సంబంధించిన అడ్మిషన్ ఆన్లైన్ చేయుటకుపుట్టిన తేది రుజువు కొరకు అభ్యాసకుని యొక్క పాఠశాల రికార్డ్ షీట్/టి.సి/స్టడీ సర్టిపికెట్ లేదా మున్సిపల్ అధికారి/తహశీల్ దారు/జిల్లా జనన మరణ రిజిస్ట్రార్ జారీ చేసిన పుట్టిన తేది అటెస్టెడ్ కాపీ అభ్యాసకులు పదో తరగతిలో అడ్మిషన్ పొందుటకు తేదీ.31.08.2025 నాటికి 14 సంవత్సరాల ఇంటర్మీడియట్ అర్హతకు 15 సంవత్సరాలు వయసు నిండి ఉండాలి.కుల



ధృవీకరణ సర్టిపికెట్,పి హెచ్ సర్టిపికెట్, టి ఒ సి ఉన్నట్లు అయితే దానికి సంబంధించిన మెమో,ఆదార్ కార్డ్,అభ్యాసుకుని పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో,అభ్యాసకుని సంతకం తో అన్ని రెండు సెట్లుగా అటేస్టెడ్ చేయించుకుని స్టడీ సెంటర్ నందు పొందుపరచాలని అన్నారు వివరాలకు 9959087110 సంప్రదించాలని, మండలంలోని ప్రతి ఒక్క రూ గృహిణులు నిరుద్యోగులు ఉద్యోగులు ఎవరైనా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంప్రదించాలని, మండలంలోని ప్రతి ఒక్క రూ గృహిణులు నిరుద్యోగులు ఉద్యోగులు ఎవరైనా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

## మహాన్యూస్ ఛానల్‌పై దాడి అమానుష చర్య

■ **దాడి వెనుక ఎంతపెద్దవారున్నా చర్యలు తప్పవని హెచ్చరిక**

**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 28–** మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై బిఆర్ ఎస్ మూకల దాడిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అమానుష చర్య అని పేర్కొన్నారు. మీడియా సంస్థల కార్యాలయాలపై ఈ రకంగా భౌతిక దాడులకు పాల్పడడం, విధ్వంసం సృష్టించడం దారుణమని ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి అని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన ప్రభుత్వం తరపున ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. సంస్థలు, వ్యవస్థలపై పెయిడ్ ఆర్టిస్ట్ లతో ఈ విధంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్యంలో సరైనదికాదని స్పష్టం చేశారు.. పార్టీ పరంగా ఛానల్స్ నిర్వహిస్తూ పెయిడ్ ఆర్టిస్ట్ లతో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగపరుస్తూ



ప్రభుత్వంపై ఇష్టమొచ్చిన రీతిలో బురద జల్లుతున్నారని అన్నారు.

ఏదైతే నిజాన్ని నిర్భయంగా అధికార పక్షమనో, ప్రతిపక్షమనో తేడా లేకుండా ధైర్యంగా న్యూస్ ప్రచారం చేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా గాని ధైర్యంగా న్యూస్ ప్రచురిస్తున్న ప్రింట్ మీడియాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం అండగా ఉంటూ పూర్తి రక్షణ కల్పిస్తామని అన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులకు చోటులేదని అన్నారు. న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడికి పాల్పడి హత్యాయత్నానికి ప్రయత్నించిన వారి వెనుక ఎంతటి ఎంత పెద్దవారున్నా వదిలిపెట్టేదిలేదని దోషులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి దాడులను అరాచకాలను సహించేదిలేదన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం

■ **ఎమ్మెల్యే కోరకు కనకయ్య**







**ఇల్లెందు జూన్ 28 నవభూమి ప్రతినిధి:** ఇందిరానగర్ గ్రామపంచాయతీలో శనివారం ఇందిరమ్మ ఇళ్ళను స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య శంకుస్థాపన చేసారు. అనంతరం జరిగిన సభలో శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ గూడులేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేస్తాం అని అన్నారు. అర్హులైన నిరుపేదలకు విడతల వారీగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బానోతు రాంబాబు. ఇల్లెందు మండల మాజీ ఉపాధ్యక్షుడు మండల రాము, మాజీ సర్పంచ్ పాయం లలిత, ఇల్లందు ఎంపీడీవో, హౌసింగ్ బోర్డు ఏఈ, ఇంద్రనగర్ గ్రామపంచాయతీ సెక్రటరీ వాసు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కల్తి పద్మ, పాయం స్వాతి, పూనం సురేందర్, మండల నాయకులు తాటి బిక్షం, కాకటి భార్గవ్, బండి ఆనందరావు, దండవుల శివ, వల్లపు ఎల్లయ్య, చిట్టి రమణయ్య, చెన్నూరి కృష్ణ, అయ్యోరి వాసు, ఈసం లక్ష్మణరావు, మేకల రాజేష్, సప్పిడి ప్రవీణ్, మహిళా నాయకురాలు పేరాల విశాలాక్ష్మి, ముత్యాల లలిత, ఈసం పుష్పలత, ఎస్.కె మైబి, ఏకుల సుగుణమ్మ, ఎన్నంపల్లి రాజమ్మ, చింతల సరోజ, గానుగ అయోధ్య, నిర్మల, కల్పన, పద్మ, రాజ్యలక్ష్మి, కాకటి భద్రమ్మ, ఇంద్రానగర్ యూత్ నాయకులు బెల్లంకొండ ఆదిత్య, గమ్మలపాటి సాయి, సృజన్, పేరాల దిలీప్, ఉండడం జైసంకు, బురక రాకేష్, ఏకుల రంజిత్, శివ శంకర్, సాయి మరియు ఇందిరానగర్ ప్రజలు జిపి వర్కర్స్ పాల్గొనడం జరిగింది

# నాగా సీతారాములు యాదవ్‌ను సన్మానించిన కాకర్ల యాదవ సంఘు నాయకులు





**రుద్రంపూర్ జూన్ 28 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెంటీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నాగా సీతారాములు యాదవ్ ను సుజాతనగర్ లోని వారి స్వగృహంలో కాకర్ల యాదవ సంఘు నాయకులు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అత్యున్నత పదవులు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చిమట శ్రీను, ప్రవీణ్, శ్రీకాంత్, వేణు, రాంబాబు, రాము, వినోద్, రాము, వెంకట్ నారాయణ గోపి, మల్లారావు, గోపాల్ కృష్ణ, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రాజు, శ్రీను పాల్గొన్నారు

# అందరివాడు మా సీతారాముడు





**రుద్రంపూర్ జూన్ 28 నవభూమి:** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు ను సన్మానించిన చాతకొండ కాంగ్రెస్ నాయకులు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు ను చాతకొండ కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ప్రజా సేవకుడిగా, సామాజిక సేవలందిస్తూ, ప్రజల సమస్యలనే తన సమస్యలుగా గుర్తించి, ప్రజలకు తోడుగా ఉండే నాగా సీతారాములుకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ ప్రజా సేవకుడిగా, ప్రజలలో ఒకడిగా ఉంటూ మీ కోసమే పనిచేస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చాతకొండ కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి వీరయ్య, చింత రమేష్, రావు కిరణ్ కుమార్, వజ్జా చందు, దెయ్యాల సమ్మయ్య, ఉబ్బని రాజు, రావు మధు, కడియాల సత్యనారాయణ, బోయనపల్లి రాము, వల్లభనేని శివ ప్రసాద్ పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

- వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి
- నూతన ప్రాంతీయ ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు
- సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సత్తుపల్లి, నవభూమి, జూన్ 28 :** ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య వైద్యులు సేవా దృక్పథంతో పని చేయాలన్నారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున వైద్యులు వారికి సేవలను సకాలంలో అందించాలన్నారు. సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రి అంతా కలియతిరిగారు. స్కానింగ్ గది, జనరల్ ఓపి, డ్రెస్సింగ్ రూం, ఇంజక్షన్ రూం, ఎక్స్ రే రూం, డెంటల్ విభాగం, ఫార్మసీ, డయాలసిస్ వార్డులను లను పరిశీలించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్, ఎన్సిడి సర్వే గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవల వివరాలు అడిగారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. పిల్లల వైద్యులు ఉన్నారా అని ఆరా తీశారు. ఏ ఏ విభాగాల్లో వైద్యుల కొరత ఉందో అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్, ఎక్స్ రే విభాగంలో టెక్నీషియన్ల వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఇతర అవసరాలు ఏమున్నాయని అడిగారు. నాల్గవ తరగతి సిబ్బంది పాత ఆసుపత్రి కి సరిపోను ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు. క్రొత్త భవనానికి పారిశుద్ధ్య, మరింత సిబ్బంది నియమించు కోవచ్చన్నారు. పారా మెడికల్ సిబ్బంది వివరాలు అడిగారు. అందుబాటులో ఉన్న మందులు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా ఆసుపత్రికి మంచి పేరు తేవాలన్నారు. మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు నిరంతరం వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తన దృష్టికి తేవాలన్నారు. జనరల్ ఓపి ఆన్ లైన్ లో జరుగుతుందా, మాన్యువల్ గా జరుగుతుందా అని అడిగారు.రెండు విధాలుగా జరుగుతున్నట్లు వైద్యాధికారులు సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ ఓపి నమోదు ప్రక్రియను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. డయాలసిస్ విభాగం ద్వారా ప్రతి రోజు 20 మందికి డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఏరియా ఆసుపత్రి పరిధిలో 41 మంది రోగులు డయాలసిస్ కొరకు నమోదు చేసుకున్నట్లు వివరించారు. వీరే రిపీటెడ్ గా వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి వచ్చాక కాక, రాకుండా నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఆహారం, జీవన శైలి పై చైతన్యం తేవాలన్నారు. పెయిన్ కిల్లర్ల వాడకం తగ్గించాలన్నారు. మెడికల్ షాపులు పెయిన్ కిల్లర్ల అమ్మకంపై నియంత్రణ చేయాలన్నారు. ఏరియా ఆసుపత్రికి కావాల్సిన పరికరాలు అందజేస్తామన్నారు. కాంట్రాక్టు రెన్యూవల్ కు చర్యలు చేపడతామన్నారు. ఆసుపత్రిలో జనరల్ సర్జన్ నియామకానికి, అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యాధికారులకు తెలిపారు. వైద్య సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. అంతకుముందు కలెక్టర్, రూ. 34 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి నూతన భవనాన్ని క్షుణంగా పరిశీలించారు. కొత్త భవనంతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. రూ. 25 కోట్లతో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల నూతన భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిసిహెచ్ఓ డా. రాజశేఖర్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నకేశవరావు తదితరులు ఉన్నారు.

# 6 గ్యారంటీలను అమలు చేయాలి

- అరులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు వెంటనే ఇవ్వాలి
- బిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్

**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 28-** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆర్ గ్యారంటీలు. 420 హామీలను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వ విఫలం అయినదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందరికీ వచ్చే విధంగా అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంద) ఖమ్మం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు, పాలేరు డివిజన్ కార్యదర్శి బందేల వెంకయ్య అన్నారు.

ఈరోజు పిండిప్రోలు గ్రామంలో రాయల వెంకటనారాయణ భవనం లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం కు పుసులూరు గిరిబాబు అధ్యక్షతన జరిగినది.

ఈ సందర్భంగా బందెల వెంకయ్య మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ హరులైన పేదలకు ఇండ్లు ఇవ్వటంలో విఫలం చెంది ఫామ్ హౌస్కె పరిమితమైందని అలాంటి. పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి వచ్చే అవకాశం ఉందని ఇప్పటికైనా నిజమైన భూమిలేని నిరుపేదలను గుర్తించి పార్టీలకతీతంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందని ఆయన అన్నారు.



అరులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు .ఇండ్ల స్థలాలు. పెన్షన్లు .రేషన్ కార్డులు ఇవ్వకపోతే భవిష్యత్తులో ప్రజా పోరాటాలు సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని బందెల వెంకయ్య రెవెన్యూ .గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే కలగజేసుకొని ప్రతి ఒక్కరికి ఇవ్వాలని బందెల వెంకయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంద) తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. పాలేరు డివిజన్ నాయకులు కొత్తపల్లి వెంకటరెడ్డి, బానోత్ శంకర్, గొడుగు విజయ్, మండల నాయకులు గోకినపల్లి సరోజిని, కుంభజాడ భారతమ్మ, పసలాదివెంకన్న. రాయిండ్ల చిరంజీవి, పుసులూరి పుల్లయ్య, మీగడ సత్యం. నామ అప్పారావు. మండల వెంకటేశ్వర్లు. దొడ్డ వెంకన్న. పోలే పొంగు ఉప్పలయ్య. తదితరులు

# వేసవి దాహార్తి తీర్చిన పేద చిన్నారులకు సత్కారం

## వేసవి దాతృత్వానికి అభినందన




**సత్తుపల్లి, నవభూమి, జూన్ 29 :** పాకెట్ మనీతో వేసవి దాహార్తిని తీర్చిన చిన్నారులు వర్షిని , హాసిని, సంజయ్, అజయ్, సారిక, క్రితిక్, జస్వంత్ లకు శనివారం విశ్వశాంతి విద్యాలయంలో సన్మానం చేశారు .విశ్వశాంతి విద్యాలయంలో చదువుకుంటున్న గాంధీనగర్ కు చెందిన నిరుపేద (3 నుంచి 7వ తరగతి) చిన్నారులు గత మే నెలలో సమీప అడవిలో పుల్లలు సేకరించి రోడ్డు వెంట చిన్న పందిరి ఏర్పాటు చేసి, దానిపై గుడ్డలు కప్పి చలివేంద్రం ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి రెండు వారాలపాటు మజ్జిగ, నిమ్మరసం, రాగి జావ అందజేసి అటుగా వెళ్లే వారి వేసవి దాహార్తిని తీర్చారు. మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి ఈ సేవ ఎక్కువగా ఉపయోగపడింది. ఈ కార్యక్రమం కొనసాగటానికి పాఠశాల యాజమాన్యంతో పాటు అక్కడ పనిచేసే ఉపాధ్యాయురాలు మణి వీరికి సహకరించారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో పాటు సహకరించిన మణి టీచర్ను శనివారం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి సత్కరించారు. గతంలో వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పాఠశాలలో జరిగిన సేవా కార్యక్రమాలకు స్పందనగా తమకు ఈ ఆలోచన వచ్చిందని ఆ విద్యార్థులు పేర్కొన్నారు

# సింగరేణి సిఎంఓను మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించిన మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు



**కొత్తగూడెం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కరణ్ రాజ్ కుమార్ ను మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు శనివారం మర్యాద పూర్వంగా కలిసి పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు.

# సౌమ్య మిశ్రాని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**ఉప్పల్ -నవభూమి:** ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ సంబంధించిన కాలనీలకి చెందిన రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ,కృష్ణ నగర్,ఎంఆర్ఆర్ కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నుండి నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైల్ కి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జైళ్ల డైరెక్టర్ జనరల్గా సౌమ్య మిశ్రా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వారం రోజుల క్రితం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయం లో హెూం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవగా వెంటనే సౌమ్య మిశ్రాకి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్,రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ భూమి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి,జీవన్ రెడ్డి, సురేందర్ రెడ్డి,వెలుమ రెడ్డి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు

# పంచాయతీ కార్మికులకు జీతాలు తక్షణమే ఇవ్వాలి

**ములకలపల్లి జూన్ 28 నవభూమి:** గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు తక్షణమే అందజేయాలని కోరుతూ టియుసిఐ అనుబంధ సంఘ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ములకలపల్లి మండల కేంద్రంలో ఎంపిడిఓ రేవతి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్,ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న కార్మికులకు రెండు నుంచి మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని, అరకొర జీతాలతో బతుకు లీడుస్తున్న పంచాయతీ కార్మికులకు జీతాలు ప్రతినెల సక్రమంగా అందజేయకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఎకౌంట్లో జమ చెస్తామని ప్రకటించి ఇవ్వట్లేదని, మూడు నెలలు అయినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు కార్మికులకు జీతాలను వారి వ్యక్తిగత అకౌంట్లలో జమ చేయలేదని అన్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో కార్మికులకు జీతాలు పెండింగ్లో ఉన్నాయని, అడ్డ మీద కూలీలకు ఇస్తున్న వేతనం కూడా పంచాయితీ కార్మికులకి ఇవ్వని స్థితి ఉన్నదని విమర్శించారు. గొర్రె తోక బెత్తడు అన్న చందంగా ఉన్న జీతాలను కూడా సక్రమంగా నెల నెల ఇవ్వకపోవడంతో పంచాయితీ కార్మికులు వారి కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉన్నదని, తక్షణమే జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగస్తుల మాదిరిగానే వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని, పెండింగ్లో ఉన్న జీతాలను కూడా తక్షణమే అందజేయాలని వారు కోరారు. 2025 జూలై 9న దేశ వ్యాపితంగా కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె పిలుపునిచ్చాయని ఈ సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు కూడా పాల్గొంటున్నారు అని, కేంద్ర ప్రభుత్వం కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక




విధానాలను యథస్వేచ్ఛగా అమలుకు పూనుకున్నాయి అని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను నవీకరిస్తున్నామనే పేరుతో గతంలో పోరాడి సాధించిన హక్కును హరిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగిందని వీటి అమలును నిలిపివేయాలని, కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని,ఈపీఎఫ్ పెన్షన్ 9 వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ ని రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్టు తీర్పు అమలు చేయాలని,మోటార్,హమాలీ వర్కర్స్ కి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రైతాంగానికి కనీస మద్దతు ధరను ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించరాదనే డిమాండ్లతో కార్మిక వర్గం ఒక రోజు సమ్మె చేసి, నిరసన తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయితీవర్కర్స్ యూనియన్ పాల్వంచ ఏరియా నాయకుడు కోండ్రు శ్రీను, వర్కర్స్ గడ్డం నాగరాజు, కొర్సా వెంకటేష్, కుంజా నగేష్, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# దగ్గుల కార్తిక రెడ్డిని ఆశీర్వదించిన పార్టీ నాయకులు, జర్నలిస్టులు









**తల్లాడ, నవభూమి, జూన్28:** తల్లాడ పట్టణానికి చెందిన దగ్గుల రామకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె కార్తిక రెడ్డి ఓణీల అలంకరణ వేడుక శనివారం తల్లాలోని వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ విడిసి చైర్మన్ దగ్గర శ్రీనివాస్ రెడ్డి, తల్లాడ ఈవో కృష్ణారావు, అదేవిధంగా జర్నలిస్టులు దుగ్గిదేవర అజయ్, గుడిపల్లి నారాయణ, ఎండి బహుదూర్, షేక్ మహారాజ్, గురిజాల నారాయణరావు, అదేవిధంగా ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, కటి కిరణ్, కూచిపూడి వెంకటేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, కుటుంబ సభ్యులు దగ్గుల నర్సిరెడ్డి, దగ్గర అప్పిరెడ్డి, దగ్గుల రాజశేఖర్ రెడ్డి హాజరై చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# జులై 6న సిపిఐ ఖమ్మం నగర మహాసభ -కరపత్రాల విడుదల

**ఖమ్మం, నవభూమి జూలై 28 :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం నగర ఐదవ మహాసభ జులై ఆరున ఖమ్మం సెయింట్ మేరీస్ హైస్కూల్ మస్తఫానగర్లో జరుగుతుందని సిపిఐ నగర కార్యదర్శి ఎస్కె జానిమియా తెలిపారు. -శనివారం ఈ మేరకు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జానిమియా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసమే ఆవిర్భవించి ప్రజల కోసమే పని చేస్తుందన్నారు. పోరాటాల గుమ్మంగా పేరొందిన ఖమ్మం జిల్లాలో సిపిఐ నాయకులు అనన్య త్యాగాలు చేశారని వారి త్యాగాలతో ప్రజలకు అనేక హక్కులు సిద్ధించడంతో పాటు -సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. ఐదవ మహాసభలో ఖమ్మం నగరంలోని పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు, నివాస స్థలాలు, పట్టణ పేదలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తదితర సమస్యలపై చర్చించి పోరాట కార్యక్రమం రూపొందించుకోవడం =జరుగుతుందన్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి -సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి



సురేష్, జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు -బిజి క్లెమెంట్, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, నగర నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, వరదా నర్సింహారావు, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 సమ్మెపై డైరెక్టర్ పాకి సమ్మె నోటీసు



**కొత్తగూడెం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** కేంద్రం ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన గా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను సింగరేణిలో కూడా చేయుటకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న,కొత్తగూడెం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ సంజీవ్ డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు కుసింగరేణి హెడ్ ఆఫీస్ లో యూనియన్ పరంగా సమ్మె నోటీసు శనివారం అందజేశారు. కొత్తగూడెంలో ప్రారంభం కాబోతున్న ఓసి లో మొదటిగా స్థానిక నిరుద్యోగ యువకులకే అవకాశాలు కల్పించాలని,బి రిజిస్టర్ ప్రకారం స్థానికుల్ని ఉద్యోగస్తుల్ని గుర్తించాలని, భూపాలపల్లి సెక్యూరిటీ గార్డ్స్ ని యధావిధిగా కొనసాగించాలని వారు కోరారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు బోనస్ పెంచాలని, పర్మినెంట్ కార్మికులకు ప్రాఫిట్ బెనిఫిట్స్ పెంచాలని అనేక సమస్యలపై జులై 9న సమ్మె జరుగుతుందని ఈ సమ్మెకు కార్మికులంతా సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

# 30న చలో పూసుగూడెం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**ములకలపల్లి జూన్ 28 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, అశ్వరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు పిలుపు మేరకు సీతారామ ప్రాజెక్టు కలవ ద్వారా సాగునీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అందించాలని కోరుతూ ఈ జిల్లాకు అందించకుండా ఎగువ ప్రాంతాలకు తరలించడాన్ని నిరాకరిస్తూ జూన్ 30న జరుగు చలో పూసగూడెం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల ప్రజలు కోరారు. శనివారం నాడు ములకలపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ములకలపల్లి మండలం, పూసగూడెం వద్దకు హెలికాప్టర్ లో వచ్చి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ హంగు ఆర్భాటాలతో ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు ఒరిగిందేమీ లేదని, సీతారామ ప్రాజెక్టు నుండి జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందడం లేదని అన్నారు. ఇది చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిదర్శనం అని ఎద్దేవ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు అందించిన తర్వాతే మిగులు నీళ్లను వేరే ఇతర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనగ పాటి సీతారాములు, పుష్పాల చందర్ రావు, సున్నం బాబురావు, ఐతం రాజు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు తన సోదరులతో కలిసి స్వర్గీయ శాగంటి లక్ష్మికి నివాళులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్, దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో స్వర్గీయ శాగంటి లక్ష్మికి ఘనంగా నివాళులర్పించారు.

# విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి

- ఇందిరమ్మ ఇళ్లకు మట్టి ఇసుక ఉచితం
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**సత్తుపల్లి, నవభూమి, జూన్ 28–** రైతులకు వ్యవసాయానికి కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సత్తుపల్లి లోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల లభ్యతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ విత్తనాలు ఎక్కువగా అమ్ముడవుతున్నది అధికారులను ఆరా తీశారు. రైతులు అడిగే రకాలు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎరువులు ఈ–పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరగాలన్నారు. మాన్యువల్ గా అంగీకరించేది లేదని కలెక్టర్ వారికి తెలిపారు. ఈ–పాస్ మిషన్ పనితీరును పరిశీలించారు. విక్రయాల రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తుండడంతో, రైతులు వరిపై మొగ్గు చూపుతున్నారన్నారు. అధిక లాభాలున్న హార్టికల్చర్ వైపుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. పామాయిల్ పంట చాలా లాభదాయకమన్నారు. అంతర పంటలుగా ఇతర పంటలను సాగు చేయాలన్నారు. డ్రోన్ తో ఎరువుల, క్రిమీ సంహారకాల పిచికారీ తో ఖర్చు, సమయం ఆదా అవుతుందన్నారు. వ్యవసాయ అధికారులు, వారి వారి లక్ష్యం మేరకు విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీలు చేపట్టాలన్నారు.



ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన మట్టి ఇసుక ఉచితంగా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రౌండ్ అయిన ఇళ్ల నిర్మాణం త్వరితగా పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. మండలంలో 576 మందికి ఇల్లు మంజూరు కాకా 467 మంది నిర్మాణం ప్రారంభించారని అధికారులు తెలిపారు.కలెక్టర్ వెంట కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వి. శ్రీనివాస రెడ్డి, సత్తుపల్లి మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసిన తాసిల్దార్

- విద్యార్థులకు మెనూ ప్రకారం పెట్టాలి







**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 28–** సంక్షేమ వస్తే గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ఆధారంగా వంటలు వడ్డించి పెట్టాలని మండల తాసిల్దార్ జి లూథర్ విల్సన్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు పాఠశాలలో ప్రిన్సిపాల్ లేకపోవడంతో అక్కడ ఉన్న ఏఎన్ఎం ను రికార్డులను తెప్పించుకొని పరిశీలించారు అనంతరం వంటగదిని పరిశీలించి విద్యార్థుల మెనూ ప్రకారం పెడుతున్నారని వంట మనుషులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి సాధక బాధలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా



తాసిల్దార్ కు విద్యార్థులు తమ సంక్షేమ వసతి గృహ అధికారి ఉదయం వచ్చి వెళ్ళిపోతుంటాడని చెప్పడంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు వసతి గృహం కూలిపోవడానికి సిద్ధంగా ఉందని వర్షం వస్తే తాము నిద్రపోయే పరిస్థితి లేదని విద్యార్థులు తాసిల్దార్ కు మొరపెట్టుకున్నారు వెంటనే ప్రభుత్వానికి రాశి పంపుతానని విద్యార్థులకు తాసిల్దార్ హామీ ఇచ్చారు అనంతరం పక్కనే ఉన్న బీసీ బాలికల వస్తే గృహాన్ని సందర్శించి సంక్షేమ వసతి అధికారిని విద్యార్థులకు వచ్చిన నోటు పుస్తకాలు దుస్తులు పంపిణీ చేశారని ప్రశ్నించారు అనంతరం తాసిల్దార్ చేతుల మీదుగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు తాసిల్దారు వెంట ఆర్ఐ లు వీరన్న లక్ష్మణ్ ఉన్నారు

# మహాన్యూస్ ఛానల్‌పై దాడి అమానుష చర్య

- దాడి వెనుక ఎంత పెద్దవారున్నా చర్యలు తప్పవని హెచ్చరిక
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 28:** హైదరాబాద్ మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై బిఆర్ ఎస్ మూకల దాడిని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అమానుష చర్య అని పేర్కొన్నారు. మీడియా సంస్థల కార్యాలయాలపై ఈ రకంగా భౌతిక దాడులకు పాల్పడడం, విధ్వంసం సృష్టించడం దారుణమని ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి అని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన ప్రభుత్వం తరపున ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. సంస్థలు, వ్యవస్థలపై పెయిడ్ ఆర్టిస్ట్ లతో ఈ విధంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్యంలో సరైనదికాదని స్పష్టం చేశారు.

# మహిళా మోర్చా రాష్ట్ర నేత బానోత్ విజయలక్ష్మిని పరామర్శించిన బీజేపీ మాజీ జిల్లాఅధ్యక్షులు జివికే మనోహర్ రావు





**కొత్తగూడెం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మి భర్త స్వర్గీయ బానోత్ కిషన్ మృతికి బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు జి వి కే మనోహర్ రావు సంతాపం తెలిపారు. కిషన్ నాయక్ ఇటీవల మరణించిన నేపథ్యంలో శనివారం పాండురంగాపురం వారి స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి,శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవినాయక్ ఆయన వెంట ఉన్నారు.

# ప్రభుత్వ చొరవతో విద్యుత్ సమస్యలు పరిష్కారం, ఏఈ అనూష



**ఎర్రుపాలెం, నవభూమి,జూన్ 28 :** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో ప్రభుత్వ చొరవతో మండలం లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందని ఏఈ జీ అనూష తెలిపారు.మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో నూతనంగా మంజూరైన 15 నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు పనులను శనివారం అనూష మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు కోటపాటి పాండురంగా రావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే వెంకటేశ్వరరావు లతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించిన భట్టి విక్రమార్క కు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో లైన్మెన్ టి వంశీ కృష్ణ,ధర్మారావు నారద,నాగయ్య,పూర్ణ,రవి,ఆంజనేయులు,హనుమయ్య,తదితర నాయకులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో సీమ్ లయన్ జిమ్ ప్రారంభం

**ఉప్పల్ -నవభూమి:** బోడుప్పల్‌లో,నూతనంగా ఏర్పాటు చేసిన సీమ్ లయన్ జిమ్ నీ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డితో కలిసి ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్ఛార్జి రాగిడీ లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా నిర్వహకులకు బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్‌చార్జ్ రార్గిడీ లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు

# శేషగిరి భవన్‌లో సింగరేణి కార్మిక సంఘాల ఉమ్మడి కార్యాచరణ ప్రకటన

**కొత్తగూడెం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం కార్మిక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న భారతదేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఒక రోజు సమ్మె చేయనున్నారు. ఈ మేరకు సిపిఐ కార్యాలయం శనివారం శేషగిరిభవన్ పలు కార్మిక సంఘాలు ఉమ్మడి విలేఖర్ల సామావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఇందులో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య,ఐఎన్ టీయూసీ నుండి త్యాగరాజన్, సీఐటీయూ రాజిరెడ్డి, టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ పాల్గొని మాట్లాడారు. కార్మిక సంక్షేమం కోసం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి బీజేపీ మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా అమల్లోకి తీసుకొచ్చిందని, కార్మిక సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లేని పరిస్థితి రాబోతున్నదని, బార్గేయినింగ్ చేసే అవకాశం ఉండదని, దీనికి వ్యతిరేకంగా ఒక రోజు టోకెన్ సమ్మె చేయనున్నట్లు వారు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి పోరాటం పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా. కార్మిక వర్గం వ్యతిరేకంగా పని చేస్తోందన్నారు. ఈ



హెచ్చరిక సమ్మె మాత్రమేనని, అవసరమైతే దీర్ఘకాలిక పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్మిక వర్గ చైతన్యం కోసం సమ్మె, జీతాల కోసం కాదు, బతుకుల కోసం చేస్తున్న ది ఈ సమ్మె, అన్ని కార్మిక సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు కార్మిక,రైతు రాజకీయ పార్టీలు 50 కోట్ల మంది సమ్మె లో ఏకతాటిపైకి వచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ప్రధాన ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందించాలి



**తల్లాడ ,నవభూమి, జూన్ 28:** తల్లాడ స్థానిక మండల కేంద్రంలో ఉన్న ప్రధాన ఆరోగ్య కేంద్రాన్ని భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఐద్వా) తల్లాడ మండల కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా మహిళా సంఘం రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు సిబ్బంది తీసుకునే జాగ్రత్తలు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. మండలంలో 42 గ్రామాలు 60000 మంది జనాభాతో భౌగోళికంగా ఉందని కానీ జనాభా తగ్గిన విధంగా ప్రభుత్వ ఆసుపత్రి 30 పడ కలకు పెంచి 24



గంటలు సేవలు కొనసాగించాలని సిబ్బందిని పెంచి అన్ని రకాల టెస్టులు ఎక్స్రెంట్ మిషన్స్ సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వ హాస్పిటల్లో ప్రజలకు ఉన్న అపోహలను తొలగించి నమ్మకాన్ని పెంచి ప్రైవేట్ దోపిడీని అరికట్టి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉన్నత అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు వినియోగించుకోవడం ద్వారా ప్రజల్లో నమ్మకాలు బలపడి వైద్య సేవలు వినియోగించుకునే అవకాశం ఉంటుందని. తద్వారా ప్రైవేట్ దోపిడీని అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు శీలం పకీరమ్మ, తమ్మిశెట్టి నాగమణి, పేరసాని లత, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతు హక్కులను కాలరాస్తూ కార్పొరేటర్లకు ఊడిగాలు చేస్తున్న ప్రభుత్వాలు

**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 28:** రైతు హక్కులను కాలరాస్తూ కార్పొరేటర్లకు ఉడిగాలు చేస్తున్న ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పనిచేయాలని సిపిఎం పార్టీ శిక్షణ తరగతులలో నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశంలో మార్కెట్లను ప్రైవేటీకరించి పత్తి కొనుగోళ్ల నుండి ప్రభుత్వం తప్పుకునేందుకు ప్రయ త్నం చేస్తుందని రైతుపంట అమ్ముకునే హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తు రైతు వ్యతిరేక నల్లచట్టాలను కార్పొరేట్ల కోసం మరో రూపంలో అమలులోకి తెచ్చేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధమైందని సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు విమర్శించారు.మండల కేంద్రంలోని రామిశెట్టి పుల్లయ్య భవనము నందు రెండవరోజు సిపిఎం పార్టీ మండల శిక్షణతరగతులుశనివారం నిర్వహించారు .ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావువ్యవహరించారు.ఉదయం పార్టీ నిర్మాణం,పని పద్ధతులు అనే క్లాసు ను గోపాలరావు బోధించగా,మతం-మతో న్మాదం అనే అంశాన్ని డిఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ బోధించారు. కర్తవ్యాలు అనే అంశాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య బోధించారు.అనంతరంవారు మాట్లాడు తూ దశాబ్దాల కాలంగా కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తున్న విధానా నికి స్వస్తి పలికి తన గుత్తేదారులకు పంచి పెట్టేందుకు కొనుగోలు నుండి తప్పు కొనేందుకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.మతాన్ని తెరపైకి తెచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం



దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకు అన్ని రకాల సహాయం చేస్తుందని విమర్శించారు.బిజెపిని ఓడించటమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు.రాష్ట్రంలో ప్రజలకు పలు రకాల హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటి అమలుపరచటంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.స్థానిక సంస్థలఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు ప్రకటించిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లాకమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,గామాసు జోగయ్య, సగుర్తి సంజీవరావు,గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు,నల్లమోతు హనుమంత రావు,షేక్ లాలా,జార్జి టెన్నిషన్,నాగులు మీరా,నాగులవంచ వెంకట్రామయ్య, చిత్తారు కిషోర్,గవరరాజు రాములు, కూడెల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**కొత్తగూడెం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** జులై 9న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ఏర్పాటు చేసిన కార్మిక యూనియన్ల జేఏసీ సమావేశంలో మాట్లాడారు. కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మెతో కనువిప్పు కలగాలని చెప్పారు. 44 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకించారు. కార్పొరేట్ సంస్థలకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రను ఖండించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు మరియు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు సెంట్రల్ కమిటీ మెంబర్ ఈశ్వర్, ఫిట్ సెక్రెటరీ పిచ్చయ్య, జి.ఎస్ శ్రీనివాస్, ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రటరీలు, చంద్రశేఖర్, తిరుపతి, అశోక్, పి పి రాజు, సాగర్, కాజా భక్ష, పూర్ణ, పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని నియంత్రించాలి

### మండల ఎంఈఓకి వినతి పత్రం

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి

**అశ్వాపురం జూన్ 28 నవభూమి:** అశ్వాపురం మండల పరిధిలో పలు ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూళ్లను నియంత్రించాలని అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న వారిపై చర్యలు చేపట్టాలని, అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం ఎంఈఓ కి వినతిపత్రం అందించడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులకు తమ పిల్లలకు మంచి విద్య అందించాలని ఆలోచన ఉంటుందని దీన్నే అదునుగా చేసుకొని వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ ఒక నియంతలా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రతి ఏటా విద్యార్థి సంఘాలు ఈ సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వస్తున్నప్పటికీ వారి నిర్లక్ష్యం మూలాన హద్దు అదుపు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు నియంతల వ్యవహరిస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయం పై ఆలోచన చేసి, ప్రతి ఏటా ఇష్టారాజ్యంగా పెంచుతున్న ప్రైవేటు పాఠశాలల ఫీజులపై నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రతి ప్రైవేటు పాఠశాలలో 25% ఉచిత విద్యను పేద విద్యార్థులకు అందించాలని అదేవిధంగా బుక్ స్టాల్స్ లో సైతం 25 రూపాయలు ఖరీదు చేసే పాఠ్యపుస్తకాన్ని 280 నుంచి 460 వరకు అమ్ముతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలు మరియు బుక్ స్టాల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో అన్ని సంఘాలను ఏకం చేసుకుని ఉద్యమాన్ని నిర్మించక తప్పదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి అక్కినపల్లి నాగేంద్రబాబు, మండల నాయకులు, ఇసంపల్లి ప్రసాద్, గణేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందులో సిద్ధార్థ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం









**ఇల్లెందు జూన్ 28 నవభూమి:** సిద్ధార్థ నేచర్ క్యూర్ అండ్ హెల్త్ సెంటర్ ను శనివారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఇల్లెందు పట్టణంలోని మార్కెట్ యార్డు రహదారిలో నెలకొల్పబడిన ఈ హెల్త్ సెంటర్ ను ఎమ్మెల్యే కోరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ఈ సందర్భంగా సెంటర్ నిర్వాహకులు నేచురోపతి ఆక్యుపంక్చర్ అండ్ కైరో థెరపిస్ట్ లింగాల వెంకన్న బిపి, వైద్య పరీక్షలు చేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య కు అన్నీ నార్మల్ గా ఉన్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇల్లెందు ఏరియా ప్రజలకు నేచురోపతి ఆక్యుపంక్చర్ సెంటర్ కూడా అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని, వివిధ రకాల దీర్ఘ కాలిక నొప్పులకు మంచి పరిష్కారం ఈ సెంటర్ చూపిస్తుందని, దీనిని ఇల్లెందు ఏరియా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇల్లెందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ రేళ్ళ లక్ష్మి, మండల వైస్ ఎంపిపి మండల రాము, ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ పిసివి స్వామి, ప్రముఖ రచయిత, గాయకులు కొమిరె వెంకన్న, పోలారం మాజీ ఉప సర్పంచ్ శ్రీరాం కోటయ్య, సీనియర్ జర్నలిస్ట్ తుమ్మలపల్లి ప్రసాద్, ప్రముఖ ఆక్యుపంక్చర్ డాక్టర్ ఎల్ ఉదయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, తాటి బిక్షం, ప్రభుత్వ ఉపాధ్యాయులు సుందర్, లింగాల వెంకన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కేటీపీఎస్‌లో జరిగిన ప్రమాదానికి యాజమాన్యమే బాధ్యత వహించాలి

- సుబ్బారావు కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని బిజెపి డిమాండ్
- బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి




**పాల్వంచ టౌన్ జూన్ 28 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ కేటీపీఎస్ లో నిన్న జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత కేటీపీఎస్ యాజమాన్యానిదే అని బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న కేటీపీఎస్ ప్రమాదంలో మరణించిన సుబ్బారావు కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం మరియు కుమారుడికి ఇంజనీరింగ్ స్థాయి ఉద్యోగం జెన్కో యాజమాన్యం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ యొక్క ప్రమాదానికి కారణం నిర్లక్ష్యంగా హైడ్రోజన్ సిలిండర్ నిర్వహణ, నిపుణులైన వారి పర్యవేక్షణలో చేయాల్సిన పనులని ఆర్టిజన్ కార్మికులతో చేయించడం, అదేవిధంగా కమర్షియల్ సిలిండర్లు వాడాల్సిన దగ్గర డొమెస్టిక్ సిలిండర్లను వాడటం ఇటువంటి సంఘటనల కారణంగానే ప్రమాదం జరిగిందని,ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా జెన్కో యాజమాన్యం చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్సులు కల్లోజు నాగరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌కతాలో అత్యాచారం ఘటనకు ఖండన

- ఘటనను ఖండించిన కొత్తగూడెం బార్ అసోసియేషన్

**కొత్తగూడెం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** కోల్‌కతా లా కాలేజీ లో విద్యార్థిని పై సామూహిక అత్యాచారం ఘటనను కొత్తగూడెం బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఇది మనసు కలిచివేయడ కాక, మన న్యాయ వ్యవస్థ మరియు సమాజ విలువలపై బలమైన దెబ్బ అని ఈ దారుణ ఘటనలో నిందితుల్లో ఒకరు అదే లా కాలేజీకి చెందిన మాజీ విద్యార్థి, ప్రస్తుతం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మరియు క్రిమినల్ లాయర్ కూడా అని.మిగతా ఇద్దరు ప్రస్తుతం అదే కాలేజీలో చదువుతున్న విద్యార్థులు.బాధిత విద్యార్థిని తమ కళాశాల విద్యార్థినే అయినప్పటికీ, కాలేజీ యాజమాన్యం స్పందించకపోవడం అత్యంత బాధాకరమన్నారు.

నిందితులకు రాజకీయ అండ ఉండటం వల్లనే ఇప్పటికీ వారు శిక్షార్హులుగా గుర్తించబడకుండా ఉండటం అనుమానాస్పదంగా ఉందన్నారు.

బార్ అసోసియేషన్ డిమాండ్: నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి కాలేజీ యాజమాన్యంపై కూడా బాధ్యతారాహిత్యానికి సంబంధించి



విచారణ జరపాలి, న్యాయం ఆలస్యం కాకుండా, బాధితురాలికి తక్షణ న్యాయ సహాయం అందించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన శిక్షల ద్వారా సమాజానికి గట్టి సందేశం ఇవ్వాలని కోరారు.

సోమవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులునల్ల బ్యాడ్జులు ధరించి కోర్టులకు హాజరై తమ నిరసన వ్యక్తం చేయనున్నారు. ఇది ఒక శాంతియుత నిరసనగా, న్యాయం కోసం గళమెత్తే చర్యగా ఉంటుందని అసోసియేషన్ అభివర్ణించింది. ఈ సమావేశంలో: బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి కనకం చిన్నికృష్ణ, క్రీడల సంస్కృతి కార్యదర్శి ఉప్పు అరుణ్, గ్రంధాలయ కార్యదర్శి మాలోత్ ప్రసాద్, మహిళా కార్యదర్శి అడపాల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కవితకు లేదు

## కవిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న టిడిపి నేత ముద్రగడ వంశీ



**ఇల్లెందు జూన్ 28 నవభూమి ప్రతినిధి:** భారత దేశంలో ఒక పరిపాలనా దక్షులడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ విమర్శించారు. బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలపై ముద్రగడ వంశీ ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకం అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జలస్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్థవంతమైన చర్చ జరగాలని ముద్రగడ వంశీ కోరారు. ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం.. మందిది సోమవారం అన్నట్లు బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యాని తినిపించి దీని పై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం లేదన్న కవిత విమర్శలు సరికావని స్పష్టం చేశారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వంతో పాటు అదే విధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ధి పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని అన్నారు. "కదలని బొమ్మకు కవితలు చెప్పినా .. మారని మనిషికి నీతులు చెప్పినా ఒకటేనని" ఆ విషయం కవిత విషయంలో రుజువు అవుతుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. రాయలసీమను రతనాలసీమగా మార్చుతామని చెప్పింది కవిత తండ్రి కేసిఆర్ కాదా? అని ప్రశ్నించారు. రోజా ఇంటికి కెసిఆర్ ఆయన సతీమణితో పాటు కూతురు కవిత వెళ్లి చాపల పులుసు తినలేదా అని బక్కని ప్రశ్నించారు. ఆంధ్ర పర్యటనలో ఆనాడు చేసిన వాగ్దానాలు హామీలు మరిచిపోయారా ? అని వాటికి సంబంధించిన మీడియా క్లిప్పింగ్స్ తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. మీ తండ్రి కెసిఆర్ పరిపాలన విధ్వంసం గురించి మాట్లాడవా..?

మీ తండ్రి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి కవిత మాట్లాడితే బాగుంటుందని వంశీ డిమాండ్ చేశారు. కాళేశ్వరం అక్రమాలపై కెసిఆర్, మీ బావ హరీష్ రావుల తీరుపై నోరు విప్పితే బాగుంటుందని కోరారు. అదేవిధంగా కవిత సోదరులు కేటీఆర్ ఈ ఫార్ములా రేస్, డ్రగ్స్ దందా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కవిత స్పందిస్తే ప్రజలు హర్షిస్తారని పేర్కొన్నారు. లిక్కర్ దందాలో తీహార్ జైలులో చిప్పకూడు తిని హైదరాబాద్ బిర్యానీ రుచి గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్లు విధ్వంసం చేసి అన్ని విధాల రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టిన మీ తండ్రి కేసీఆర్ పాలన గురించి ఎన్నో కథలు చెప్పవచ్చని ప్రజలు ఇంకా చెప్పుకుంటున్నారని ముద్రగడ వంశీ విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పాఠాలు నేర్చుకుని మీ తండ్రి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని, ఇదే పార్టీ నుండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని పార్టీ ఎందరికో రాజకీయ భిక్ష పెట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ సెంటిమెంట్ పేరిట అధికారంలోకి వచ్చి అనేక కుంభకోణాలు చేసిన కుటుంబానికి అంతకుమించి ఏం తెలుస్తుందని కవితను ఉద్దేశించి విమర్శించారు. కవిత వ్యాఖ్యల పై టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు పాలమల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దేశవత్ శ్రీహరి, సీనియర్ నాయకులు కార్ నరసన్న, తదితరులు ఖండించారు.

# ఘనంగా వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు







**ఎర్రుపాలెం,జూన్ 28 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.స్వామి వారు,అమ్మవార్లు ముత్యాల కవచ అలంకారరూపంతో భక్తులకు దర్శన మిచ్చారు.వేకువ జాముననే పంచామృ తాలతో సర్వాంగఅభిషేకం ఘనంగా నిర్వహించారు.స్వామివారికిఅమ్మ వార్ల కు నిత్యకళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ,అర్చకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామివారి,అమ్మ వార్ల గుణగణాలను తెలుపుతూకంకణాల ధారణ,మాంగల్య ధారణ,తలంబ్రాలు వేడుక, కల్యాణమును అంగరంగ వైభవం గా నిర్వహించారు.కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కున్నారు.మహిళ భక్తులు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకుఅన్నదాన కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమం లో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి, ఈవోకొత్తూరుజగన్మోహన్రావు,సూపర్నెంటెడ్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య,జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు, ప్రధానఅర్చకులు ఎం వెంకటరమణ,రాజీవ్ శర్మ,మురళీ మోహన్ శర్మ,కే రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి,శ్రీనివాస్,చక్రధర్, ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసిన పాల్వంచ బిఆర్ఎస్ నాయకులు





**కొత్తగూడెం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ శనివారం పాల్వంచలో జరిగిన స్వేరోస్ సమావేశానికి హాజరై అనంతరం పాల్వంచ పాత మున్సిపల్ కార్యాలయం రోడ్ లోని హెూటల్ కు విచ్చేసిన సందర్భంలో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకి 24 గంటలు పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలలలోనే ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారని, అలాగే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలిచి తిరిగి అధికారంలోకి వస్తుందని, రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చినటువంటి 6 గ్యారంటీలు,హామీలను అమలు చేసే వరకు వారిని నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ళ కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, మంగళగిరి పూర్ణ, తోట లోహిత్ సాయి, కాలేరు అఖిల్ మహర్షి, కూరెల్లి మురళీమోహన్, మహమ్మద్ హసీబ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని నియంత్రించాలి

## ■ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా



**కొత్తగూడెం జూన్ 28 నవభూమి ప్రతినిధి:** పలు ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూళ్లను నియంత్రించాలని అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న వారిపై చర్యలు చేపట్టాలని, ఫహీమ్ డిమాండ్ చేసారు అనంతరం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులకు తమ పిల్లలకు మంచి విద్య అందించాలని ఆలోచన ఉంటుందని దీన్నే అదునుగా చేసుకొని వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ ఒక నియంతలా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రతి ఏటా విద్యార్థి సంఘాలు ఈ సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వస్తున్నప్పటికీ వారి నిర్లక్ష్యం మూలాన హద్దు అదుపు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు ఈరోజు నియంతల వ్యవహరిస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయం పై ఆలోచన చేసి, ప్రతి ఏటా ఇష్టారాజ్యంగా పెంచుతున్న ప్రైవేటు పాఠశాలల ఫీజులపై నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రతి ప్రైవేటు పాఠశాలలో 25% ఉచిత విద్యను పేద విద్యార్థులకు అందించాలని అదేవిధంగా బుక్ స్టాల్స్ లో సైతం 25 రూపాయలు ఖరీదు చేసే పాఠ్యపుస్తకాన్ని వందల్లో అమ్ముతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలు మరియు బుక్ స్టాల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో అన్ని సంఘాలను ఏకం చేసుకుని ఉద్యమాన్ని నిర్మించక తప్పదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అజీత్, వంశీ, రానదీర్, వినయ్, సృజన్ తదితరుల పాల్గొన్నారు.